శ్రీ

వ్యాసోదయము.

గ్రంథకర్త:

బసవరాజు సీతారామరావు,

యాడికి కొట్టాలపల్లె.

28-3-67

ముద్రితము:

భద్రావతి పవర్ ప్రెస్ - తాడిపత్రి.

రు 0-75

శ్రీ

వ్యాసోదయము.

గ్రంథకర్త:

బసవరాజు సీతారామరావు,

యాడికి కొట్టాలపల్లె.

28-3-67

ముద్రితము:

భద్రావతి పవర్ ప్రెస్ - తాడిపత్రి.

అంకితము.

శ్రీ చక్రముననుండి సిరులిచ్చు నేతల్లి
          తన భక్తకోటికి దయ దలిర్ప
సకల గీర్వాణాంధ్ర సుకవీంద్రు లేతల్లి
          చరణాబ్జయుగళ సంస్మరణ రతులు
ఆబ్రహ్మకీట పర్యంతంబు జననిగా
          నేతల్లిని వచింతు నెల్లశ్రుతులు
ధగధగాయితరత్న తాటంకయుగళమే
          తల్లికి కుముదబాంధవుడు రవియు
ఏజనని దివ్యపాద పంకేజ రజము
విబుధ కోటీరమణులపై విస్తరిల్లు
అట్టి శ్రీ మాతకిది మహోహర్ష మొదవ
అంకిత మొనర్చుచున్నాడ నధిక భక్తి.

॥ శ్రీ ॥

విజ్ఞప్తి.

శ్రీమదాంధ్ర మహాభారతము నందలి వ్యాసజనన ప్రతిపాదకమగు నితిహాసము నాధారముగా గొని "వ్యాసోదయ" మను నీ చిన్ని పొత్తమును రచించితిని. పద్య శతముగల ఈ కావ్యమును గుణగ్రహణ పారీణులగు సహృదయుల కరకమలములయందుంచు చున్నాడను. గ్రంధరచనమునకిదియే ప్రథమ ప్రయత్నమగుటచేత నిందు దోసగులుపొసగియున్నచో సాక్షాన్నారాయణమూర్తియు, బ్రహ్మర్షి శ్రేష్ఠుండును, నయిన శ్రీ వేదవ్యాసమహర్షి జననాత్మకమగు పుణ్యకథయని యైనను దీనిని సుజనులాదరింపక పోరని తలంతును.

ఈ గ్రంధమునుచూచి సంతోషించి యటనటగల దోషముల సవరించి యొసగిన బహు గ్రంథ రచనాకోవిదులును పూజ్యపాదులును నైన బ్ర॥ వే॥ విద్వాన్ శ్రీ జోస్యం జనార్దన శాస్త్రిగారికి కృతజ్ఞతాభివందనములొనర్చు చున్నాను.

నేనడిగినదే తడవుగ వాత్సల్యమున తన యభిప్రాయము నొసంగిన సంస్కృతభాషా కోవిదులును, గురుతుల్యులును నైన బ్ర॥ వే॥ పురోహితం కృష్ణాచార్యుల వారి కనేక నమస్కృతులొనర్చుచున్నాను. మరియు నీ కావ్యమునకు దయయుంచి "పరిచయము" ను వ్రాసిన విద్వచ్ఛిరోమణులును పూజ్యులును నైన బ్ర॥ వే॥ తిలకం తిరువేంగడాచార్యుల వారికి నమస్కార సహస్రములర్పించు చున్నాను.